తెలుగు కళా సమితి, కువైట్ వారిచే 28 అక్టోబరు న జరుగు పిల్లల పోటీలకు

## సామెతలు

అంగట్లో అరవు - తల మీద బరువు
ఆకలి రుచి ఎరుగదు - నిద్ర సుఖమెరుగదు
అంత్యనిష్ఠూరం కన్న ఆది నిష్ఠూరం మేలు
ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు
ఇంటి పేరు కస్తూరి వారు - ఇంట్లో గబ్బిలాల కంపు
వుట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగురుతానందంట
వుయ్యాలలో బిడ్డను పెట్టి వూరంతా వెతికినట్టు
ఎవరు తవ్వుకున్న గోతిలో వాడె పడతాడు
ఏ గూటి చిలక ఆ గూటి పలుకే పలుకుతుంది
ఒకే దెబ్బకు రెండు పిట్టలు
ఒక్కొక్క రాయి తీస్తుంటె కొండ అయినా తరుగుతుంది
ఓడ ఎక్కే దాకా ఓడ మల్లయ్య - ఓడ దిగిన తరువాత బోడి మల్లయ్య
కంచు మోగినట్లు కనకంబు మ్రోగునా
కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువే
కర్ర విరగదు - పాము చావదు
కాచిన చెట్టుకే రాళ్ళ దెబ్బలు
కాలం గడిచి పోతుంది - మాట నిలిచి పోతుంది
గంజాయి తోటలో తులసి మొక్క
గుర్రాన్ని ఏటి వరకు తీసికెళ్ళగలమేగాని - నీళ్ళు తాగించలేం
చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు
చిత్తం చెప్పుల మీద భక్తి శివుడి మీద
జోగీ జోగీ రాసుకుంటె బూడిద రాలినట్లు
తనకు మాలిన ధర్మము - మొదలు చెడ్డబేరం
తల్లిని నమ్మిన వాడు - ధరణిని నమ్మినవాడూ చెడడు

created using
BCL easyPDF
Printer Driver

తాజెడ్డ కోతి వనమెల్ల చెరిచింది

తినగా తినగా గారెలు చేదు

తెగేదాకా లాగరాదు

తెలిసే వరకే బ్రహ్మ విద్య - తెలిసిన తరువాత కూసువిద్య

దానాలలోకెల్ల విద్యాదానం శ్రేష్ఠం

దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి